# ది రిటైర్మెంట్ అండ్ ఆఫ్టర్

బులుసు రాధాకృష్ణమూర్తి



సుబ్బారావు సహజంగానే పిసినారి. ఈ మధ్యనే ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో సూపరింటెండింగ్ ఇంజనీరు చేసి పదవీవిరమణ చేశాడు. ఇంక చూస్కోండి, అతడి పిసినారితనానికి అంతు లేకుండా పోయింది. డిపార్ట్ మెంటులో చేరినప్పటినుండి జీతం కాక పై రాబడి చాలా ఎక్కువగా ఉండేది. సర్వీసులో ఉన్నప్పుడు, ప్రభుత్వం ఇచ్చిన ఫోను, వాహనం, శుభ్రంగా వాడుకునేవాడు. ఇంక ఇంటి పనులు, సొంత పనులు చెయ్యడానికి ఇద్దరు-ముగ్గురు సేవకులు. కాంట్రాక్టర్లు లంచాలే కాక, వస్తురూపంలో చాలా ఇచ్చేవారు. అందుచేత, తన మొత్తం జీతం అంతా మిగులే! పై రాబడితో అనేకస్థలాలు, అపార్ట్‌మెంటులు కొనేవాడు. భార్యకైతే బోల్డు బంగారు నగలు, ఖరీదైన పట్టుచీరలు కొనిపెట్టేవాడు. ఇలా సర్వీసులో ఉన్నంత కాలం, సుబ్బారావు జీవితం దర్జాగా గడిచిపోయింది. కాని, రిటైరయ్యాక మొదలయ్యాయి, సుబ్బారావు కష్టాలు. కారుంటే కాని కాలు బయట పెట్టని సుబ్బారావుకి, రిటైరయ్యాక పాత, డొక్కు స్కూటరుని పైకి తీసి సర్వీసింగ్ చేయించి వాడటం మొదలు పెట్టేడు. భార్య శారద కొంచెం లావుగా ఉంటుందేమో, స్కూటరు మీద వెళ్లడం కష్టంగానే ఉంది.

"అలవాటై పోయింది కదా, ఒక కారు కొనుక్కుందామండీ! ఎక్కడికెళ్ళాలన్నా ఇబ్బందిగా ఉంది. ఈ డబ్బు, ఈ ఆస్తులు ఎవరి కోసమండీ? ఇప్పుడు అనుభవించక పోతే, ఇంకెప్పు డనుభవిస్తామండీ?" అడిగింది శారద ఒక రోజు.

"మనకి కారెందుకు శారదా? కారంటే ఈ రోజుల్లో మాటలా! డ్రయివరుని పెట్టుకోవాలి, వాడికి నెల నెలా కనీసం రెండు వేలు జీతం ఇవ్వాలి. ఇంక పెట్రోలు. పెట్రోలు రేట్లు ఇప్పుడు రోజు రోజుకీ ఎలా పెరిగిపోతున్నాయో, నీకు తెలుసు కదా! కార్లు మనలాంటి రిటైరైనవాళ్లకి కాదు శారదా, రెండు చేతులా సంపాదిస్తున్నవాళ్లకి. మనకేముంది? నెల నెలా పెన్షను రావడమే గొప్ప. పెన్షనుతో కారు ఎలా మెయిన్‌టెయిన్ చెయ్యగలమనుకుంటు న్నావు?" కోపంగా అడిగాడు సుబ్బారావు.

"ఏదైనా అడిగితే చాలు, పొదుపు లిస్టు ఏకరువు పెడతారు. ఏం అంత కదుక్కు పోతున్నామా? మనకిప్పుడు బాధ్యత లేమున్నాయి గనక? అబ్బాయి అమెరికాలో పెద్ద ఉద్యోగం చేస్తూ దర్జాగా ఉన్నాడు. ఉన్న, ఒక్క అమ్మాయికీ పెళ్లి చేసేసేము. శుభ్రంగా, ఇప్పుడేనా లైఫ్ ఎంజాయి చెయ్యకపోతే, మీరు ఇప్పటివరకు సంపాదించినదంతా శుద్ధ వేస్టు!"

కోపంతో ఊగిపోతూ విసవిసా కిచెన్‌లోకి వెళ్లిపోతున్న శారదని చూసి నవ్వుకున్నాడు సుబ్బారావు. ఎందుకంటే ఇలాంటి కోపాలు, మూతివిరుపులూ రిటైరైపోయేక అలవాటై పోయేయి సుబ్బారావుకి.

ఒక రోజు సుబ్బారావుకి రెండు వేల రూపాయల టెలిఫోను బిల్లు వచ్చింది. సుబ్బారావుకి గుండె ఆగిపోయినంత పనైంది. రిటైరయ్యాక వచ్చిన మొదటి టెలిఫోను బిల్లది! సర్వీసులో ఉన్నంత కాలం ప్రభుత్వ ఖర్చుతో దర్జాగా స్నేహితులకి, బంధువులకి గంటల తరబడి మాట్లాడేవారు. సుబ్బారావు టెలిఫోను బిల్లు విశ్లేషణ మొదలుపెట్టేడు. అందులో ఎక్కువగా శారద తన అక్కాచెల్లెళ్లకి, అన్నదమ్ములకి చేసినవే. "శారదా! శారదా!" కోపంతో

ఘీంకరించేడు సుబ్బారావు.

ఏం కొంప మునిగిపోయిందోనని శారద సగం సగం తాళింపు పెడుతున్నదల్లా, స్టవ్ ఆపు చేసి, పరుగు పెట్టుకుంటూ వచ్చి, "ఏమిటండీ, అలా గావుకేక పెట్టేరు. ఏం జరిగింది?" ఆత్రుతగా అడిగింది.

"ఏమండీ, ఏమిటీ టెలిఫోను బిల్లు? ఇలా అయితే మనం ఇంక తిండి ఏమి తింటాం? నీ ఇష్టారాజ్యంగా మీవాళ్ళందరికీ టెలిఫోన్లు చేసేసేవు. ఇప్పుడు బిల్లు ఎంత వచ్చిందో చూసేవా. అక్షరాలా రెండు వేల రూపాయిలు! ఇదివరకటిలా కాదు. ఇప్పుడు నేను రిటైరైనవాణ్ణి. ఆ విషయం తెలుసుకుని మసలుకో!" చెప్పేడు సుబ్బారావు.

"సరేలెండి! ఏది మాట్లాడినా. రిటైరయ్యాను. రిటైరయ్యాను అంటారు అది ఒక ఊతపదం అయిపోయింది మీకు. రిటైరైపోతే, ఇంక అడుక్కుతినాలా? గావుకేకలు పెడితే ఏమిటోననుకున్నాను. పనీ పాటూ లేకపోతే సరి!" అనుకుంటూ శారద వంటింట్లోకి వెళ్ళిపోయింది.

"ఛీ! ఈ సంసారం ఇంక బాగు పడదు" అనుకుంటూ సుబ్బారావు. "శారదా! నేనలా లైబ్రరీకి వెళ్ళొస్తాను. తలుపేసుకో" కోపంగా బయటికి బయల్దేరేడు. ఎండ మండి పోతోంది. స్కూటరుకి కూడా వయసైపోయింది. కొత్త స్కూటరు కొందామంటే నలభై వేలు. రిటైరయ్యాక, అంత డబ్బు పెట్టుబడి పెట్టడం తనకు సుతరామూ ఇష్టంలేదు. దబాడబా చప్పుడు మరీ ఎక్కువైపోయింది. ఎక్కడ ఉన్నట్లుండి ఆగిపోతుందోనని భయం పట్టుకుంది సుబ్బారావుకి. సర్వీసులో ఉన్నన్నాళ్లూ కాలు కింద పెట్టి ఎరుగడు. ఎప్పుడూ ఏదో వాహనం. జీపో, కారో ఉండేది. ఎక్కడికెళ్లాలన్నా పైసా ఖర్చుండేది కాదు. ఇప్పుడో పెట్రోలు ధరలు భగ్గుమంటున్నాయి. ఆలోచిస్తుంటే, ఇంతలో లైబ్రరీ రానేవచ్చింది. రిటైరయ్యాక, లైబ్రరీ, గుడి తన ప్రాణమిత్రులు. ఎంత ఎస్.ఐ.గా రిటైరైనా, తను పని చేయని సిటీలో సెటిల్ అవడం వలన ఒక్కరంటే ఒక్కరు తనని మనసారా పలుకరించేవాళ్లే కరవయ్యారు. తనకి నిజంగా లైబ్రరీ అంటే అంత ఆసక్తే లేదు. కాని టైమ్ పాస్! పైగా ఇంటి దగ్గర పోరు భరించలేక, ఇంటిలోని పోరు ఇంతింత కాదయా...పద్యం గుర్తుకు వచ్చింది. లైబ్రరీకి రోజూ వస్తున్నాడు కదా. లైబ్రరీకి రావడానికి తన కెంతో కొంత పెట్రోలుకి ఖర్చవుతోంది కదా. ఇంటి దగ్గర తెప్పిస్తున్న రెండు న్యూస్ పేపర్లు, రెండు వీక్లీలు మానిపించేస్తే పోలేదా? ఇంటికి వెళ్ళగానే తన ఆలోచనని వెంటనే కార్యరూపంలో పెట్టేడు.

"ఏమండీ! ఈ వేళ పేపర్లు రాలేదా?" అడిగింది శారద. వంటైపోయేక రోజూ శారద హాల్లో సోఫాలో కూర్చుని, టీ తాగుతూ రిలాక్సవుతూ పేపర్లు చదువుతుంది.

సుబ్బారావుకి ఎలా చెప్పాలో తెలిలేదు. "పేపర్లు రాకపోవడం కాదు, నేనే మానిపించేసేను" నెమ్మదిగా నసిగేడు సుబ్బారావు.

"ఏమండీ, పేపర్లు మానిపించేసేరా? మీకు పిసినారి పిచ్చి రోజురోజుకీ ముదిరిపోతోంది. అప్పరాల్ పేపర్లకి నెల కెంతవుతుందండీ? మీకు పెన్షను నెలకి సుమారు ఇరవై వేల దాకా వస్తోంది కదా! కనీసం పేపర్లు కూడా తెప్పించుకోలేమా?" శారద అసహనంగా అడిగింది.

"నీకు నెలకి రెండు వందల రూపాయి అంటే వేళాకోళంగా ఉంది. ప్రస్తుతం నీ భర్త రిటైర్డ్ ఎస్.ఐ.యే బాబూ!" టి.వి. పెడుతూ అన్నాడు సుబ్బారావు.

"మాట్లాడితే చాలు! రిటైర్డ్, రిటైర్డ్ అనే అస్త్రం ప్రయోగిస్తారు అన్నిటికీ! పేపరు కూడ లేకపోతే కాలక్షేపం ఎలా అవుతుంది? ఛీ!" విసుక్కుంది శారద.

"టి.వి చూడు! ఇప్పుడు న్యూస్ ఛానల్స్ గంట గంటకీ. ప్రపంచంలో ఎక్కడ ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో మనకి చూపిస్తున్నాయి. ఇంకా పేపర్లెందుకు?" తన తెలివిని ప్రదర్శిస్తూ అన్నాడు సుబ్బారావు.

'టి.వి ట! టి.వి చూసి చూసి, బోరు కొడుతోంది. సర్వీసులో ఉన్నప్పుడు ఎంత దర్జాగా ఉండేవాళ్లం! ఒక ఉద్యోగి రిటైరైపోతే, ఆ మనిషిలో ఇంత మార్పు వస్తుందా? 'రిటైర్డ్' అనే చిన్నపదం మనుషుల జీవితాల నింతగా మార్చేస్తుందా?' ఆశ్చర్యపోతోంది శారద. పోనీ. చిన్న ఉద్యోగస్థులు, పెన్షను తక్కువ వచ్చేవాళ్లు, జీతం తప్ప పైరాబడి రానివాళ్లు, వచ్చినా పుచ్చుకోనివాళ్లు ముందు ముందు జీవితం ఎలా గడుస్తుందోనని, డబ్బు కర్పూరహారతిలా క్షణాలలో హరించివేసే భయంకర వ్యాధులేమైనా వస్తే, చూసే దిక్కూ, దివాణం ఉండదేమోనన్న భయాందోళన లతో, అతి పొదుపుగా ఉండడంలో తప్పేమీ లేదు. కాని, తన భర్తకేం అయింది? పెన్షన్ సుమారు ఇరవై వేలొస్తోంది. బోలెడు పై రాబడీ సంపాదించేరు (తనకెంత ఇష్టం లేక పోయినా). బ్యాంకుల్లో (ఎన్ని బ్యాంకుల్లో ఉన్నాయో తనకు తెలీదు. ఎప్పుడన్నా చెబితేగా?) ఫిక్సెడ్ డిపాజిట్లు మూలుగుతున్నాయి. రెండు-మూడు అపార్టమెంటులున్నాయి, నాలుగైదు చోట్ల స్థలాలు కాక. ఏమిటో ఈ మనిషి? చివరకీ ఈ ఆస్తినంతా ఎవరనుభవిస్తారో, అదృష్టవంతులు! ఆలోచించిన కొద్దీ, మనసు పాడవడం తప్ప, ఈ మనిషిలో మార్పు వస్తుందని తనకి నమ్మకం లేదు. షెల్ఫులో ఉన్న పాత 'రీడర్స్ డైజెస్టు' మేగజైను తీసుకుని, సోఫాలో పడుకుని తిరగేయడం మొదలుపెట్టింది.

చేసేదిమీ లేక.

ఈ నెల కరెంటు బిల్లు ఎంత వస్తుందోనని సుబ్బారావు కప్పుడే భయం పట్టుకుంది. భయపడినట్లే, రెండు వేల రూపాయిలకి. కరెంటు బిల్లు చేతిలో పెట్టేడు డిపార్ట్‌మెంట్ లైన్ మాను.

అవును. క్రితం నెలంతా ఏసీ వేసుకుని, హాయిగా పడుకుంటే, రాదా? ఏదో ఒక గంటో, రెండు గంటలో వేసుకుని ఆపెయ్యడం కాదు. తనకేమో మొద్దు నిద్ర. శారదేమో తెల్లారేవరకు కట్టదు. నో! ఈ కరెంటు బిల్లు తగ్గించకపోతే, లాభం లేదు. తన పెన్షనంతా కరెంటు బిల్లుకీ, ఫోను బిల్లుకీ సరిపోతుంది. ఈ రాత్రి నుండీ రిమోటు కంట్రోలు తన దగ్గరే పెట్టుకుని, ఏ రెండు గంటలకో అలారం పెట్టుకుని లేచి, మరీ ఆపెయ్యాలి! సుబ్బారావు ఆ రాత్రి తన పథకం ప్రకారం రెండు గంటలకి అలారం పెట్టుకుని, మరీలేచి ఏసీ ఆపేసేడు.

శారద రెస్ట్‌లెస్‌గా అటూ ఇటూ దొర్లుతోంది. "ఏమండీ, ఏసీ ఆపేసేరా?" ఒళ్లంతా చెమట్లు పడుతుంటే అడిగింది శారద.

"అవును, నేను ఆపేసేను. ఫేను వేసేనుగా?" అటు [illegible] పడుకుంటూ చెప్పేడు సుబ్బారావు.

"అయిందీ! అనుకుంటూనే ఉన్నాను. [illegible] అయ్యుంటుందని, ఇన్నాళ్లూ తెల్లారేవరకూ [illegible] కదండీ, ఈ వేళ కొత్తగా మాట్లాడుతారేమిటి? [illegible]

"అప్పుడు వేరు, ఇప్పుడు వేరు! ఈ [illegible]

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-**
**ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

ఎంతొచ్చిందో తెలుస్తే అలా మాట్లాడవు. మాటిమాటికీ నా చేత వాగించక. పడుకో. ఏసీ చల్లదనం తెల్లారేవరకూ ఉంటుందిలే!" విసుగ్గా అన్నాడు సుబ్బారావు.

ఇంకా ఏమైనా మాట్లాడితే నేను ఇప్పుడు 'రిటైర్డ్' అంటాడని భయమేసి, కిక్కురుమనకుండా పడుకుంది శారద.

ఒక రోజు లైబ్రరీకెళ్లి పదకొండు గంటలకి వచ్చి సోఫాలో కూలబడ్డ సుబ్బారావుకి, షాకింగ్ న్యూస్ చెప్పింది శారద. "ఏమండీ, మన మురళీ ఇందాక ఫోను చేసేడండీ. వాళ్లు వచ్చే నెలలో ఇక్కడికి వస్తారట. ఈ సారి మీ ముద్దుల మనవడి పుట్టిన రోజు వేడుకలు ఇక్కడ చేసుకుంటారట!"

సుబ్బారావు గుండెల్లో రాయి పడింది. ఎందుచేతంటే, మురళి అమెరికా నుండి వచ్చినప్పుడల్లా తనకి తడిసి మోపెడు ఖర్చు! ఇదివరకు, సర్వీసులో ఉన్నాడు కాబట్టి ఎలాగో ఎడ్జస్టు చేసేసేవాడు. కాని, ఇప్పటి దారి వేరు. "వస్తే రానీ. ఏం చెయ్యమన్నావు?" విసుగ్గా అడిగేడు సుబ్బారావు.

"అదేమిటండీ! అబ్బాయి, కోడలు, మనవడు వస్తుంటే, సంతోషించక, అలా ఏడుపు మొహం పెడతారేమిటి?" అడిగింది శారద.

"పెట్టక? వాళ్లొస్తే ఎంత ఖర్చవుతుందో తెలుసా?"

"ఇంకో విషయం చెబితే మీ గుండె ఆగిపోతుందేమో? "నవ్వుతూ అంది శారద.

"ఏమిటది?" సుబ్బారావుకి ఆత్రుత ఎక్కువైంది.

"వాడికి మనింట్లో ఉండడానికి కుదరదట. ఏదైనా స్టార్ హోటల్లో వారం రోజులు ఒక డబుల్ రూమ్ బుక్ చెయ్యమన్నాడు. మీరొచ్చేక మళ్లీ మాట్లాడతాడట" చెప్పింది శారద.

"ఎందుకు కుదరదట? కుదరకపోతే మానేయమను. వారం రోజులు స్టార్ హోటల్లో డబుల్ రూమ్ అంటే ఎంత వుతుందో తెలుసా?" అడిగేడు సుబ్బారావు.

"ఏమో అవన్నీ మీ తండ్రీకొడుకులు చూసుకోండి! నాకు తెలీదు బాబూ!" అంటూ కిచెన్‌లోకి దారి తీసింది శారద.

సుబ్బారావు ముద్దుల కొడుకు మురళి సకుటుంబంగా అమెరికా నుండి వచ్చి, వారం రోజులు సుబ్బారావు బుక్ చేసిన డబుల్ రూమ్‌లో హాయిగా ఎంజాయి చేసేడు. మనవడు లోకేశ్& 'బర్త్ డే' వేడుకలు కూడా ఆ హోటలులోనే అతి వైభవంగా జరిపేరు. సుబ్బారావు కుదిర్చిన టాక్సీలోనే ఊరంతా తిరిగి, తెగ సంబరపడి పోయేరు. ఆఖరి రోజు వాళ్ల మామగారింటికి వైజాగ్‌కి ఫ్లైట్‌లో వెళ్లిపోయేరు.

పాపం, సుబ్బారావు, మురళీని హోటలు బిల్లు ఇమ్మనిగాని, లోకేశ్ బర్త్ డేకైన బిల్లుకాని, టాక్సీకైన డబ్బు కాని అడుగుదామని నోటి చివరి వరకూ చాలా సార్లు వచ్చి, అక్కడే ఆగిపోయింది. పేపర్లు కొనడం, మానేసి, ఏసీ వేసుకోవడం మానేసి, ఫోన్లు చెయ్యడం తగ్గించి, రూపాయి, రూపాయి పొదుపు చేసిన ఫలితం, ఇలా తుఫాను వచ్చినట్లు కొట్టుకుపోయింది. ఖర్చయిన ఈ మూడు లక్షల రూపాయిలూ మళ్లీ ఎలా సంపాదించాలి? తనిప్పుడేమైనా సర్వీసులో ఉన్నాడా? సుబ్బారావు మనసులో ఇదే ఆలోచన.

"మా బాగా అయింది! కారు కొనుక్కుందామండీ మహానుభావా అంటే, వద్దు రిటైరైపోయక కార్లూ గీర్లూ ఎవరు కొంటారన్నారు, ఇప్పుడేమైంది? మనకి కారు లేదు. మన డబ్బుపెట్టి వాళ్లు కారు కొనుక్కుంటారు. సొమ్మొకడిది, షోకొకడిది అంటే ఇదే!" తన అక్కసునంతా వెళ్లగక్కింది శారద.

ఇంతలో సుబ్బారావు లైఫ్‌లో మరో బాంబు పేలింది. ఒక రోజు టి.వి. చూస్తూండగా, వాళ్లమ్మాయి ప్రత్యూష ఫోను చేసింది. కుశలప్రశ్నలయ్యాక, "డాడీ! డాడీ!" అంటూ మురిపంగా నసుగుతోంది.

"ఏమిటమ్మా, ఏమిటి? చెప్పు. మొహమాటపడతావెందుకు?" అడిగేడు సుబ్బారావు.

"ఏం లేదు, డాడీ! ఆయన కొలీగ్స్‌ందరికీ కార్లున్నాయి. ఎక్కడి కెళ్లాలన్నా బైక్ మీద వెళ్లాలంటే ఈ ట్రాఫిక్‌లో చాలా కష్టంగా ఉంటోంది" మురిపాలొలకబోసింది ప్రత్యూష.

"అయితే, ఏంటమ్మా?" అడిగేడు సుబ్బారావు.

"ఏం లేదు డాడీ! నువ్వొక రెండు లక్షలు అప్పుగా ఇచ్చేవంటే, మా దగ్గర ఒక లక్ష రూపాయ లున్నాయి. ఏదో చిన్న కారు కొనుక్కుందామని, మీ అల్లుడుగారు మిమ్మల్నడగ డానికి మొహమాటపడుతున్నారు, డాడీ!" చెప్పింది ప్రత్యూష.

'మా తల్లే! ఏమి తెలితేటలు నేర్చేవు, పెళ్లయి ఇంకా రెండేళ్లు కూడా అవలేదు' అనుకున్నాడు సుబ్బారావు. "ఇప్పుడు కార్లు కొనుక్కోవడానికి బ్యాంకులు బతిమాలి లోన్లిస్తున్నాయి కదమ్మా!" నవ్వుతున్నట్లుగా నటిస్తూ అన్నాడు సుబ్బారావు. రెండే ళ్లవలేదు, ప్రత్యూష పెళ్లికి అయిదు లక్షలు ఖర్చుపెట్టి.

"బ్యాంకులు ఇస్తాయి కాని, వడ్డీ రేట్లు చాల ఎక్కువ డాడీ!" చెప్పింది ప్రత్యూష.

"సరేనమ్మా! ఆలోచించి చెబుతాను" ఫోను పెట్టేసేడు సుబ్బారావు. అసలే కొడుకు వచ్చిన ఖర్చుతో దిగాలుగా కూర్చున్న సుబ్బారావుకి, ప్రత్యూష ఫోను అశనిపాతమే అయింది.

"ఏమిటండీ, అలా దిగాలుగా కూర్చున్నారు? ఫోను ఎక్కడ నుంచి?" వంట ముగించుకుని హాలులోకి వచ్చిన శారద, సుబ్బారావు నడిగింది.

"ఏముంది? మీ ముద్దుల అల్లుడుగారు కారు కొనుక్కుంటారుట. మనం రెండు లక్షలు అప్పివ్వాలట. ప్రత్యూష అడిగింది" చెప్పేడు సుబ్బారావు.

"మా బాగా అయింది! కారు కొనుక్కుందామండీ మహానుభావా అంటే, వద్దు రిటైరైపోయక కార్లూ గీర్లూ ఎవరు కొంటారన్నారు, ఇప్పుడేమైంది? మనకి కారు లేదు. మన డబ్బుపెట్టి వాళ్లు కారు కొనుక్కుంటారు. సొమ్మొకడిది, షోకొకడిది అంటే ఇదే!" తన అక్కసునంతా వెళ్లగక్కింది శారద.

"సరే! సందు దొరికితే చాలు, సాధింపు మొదలుపెడతావు. ఇప్పుడేం చేద్దాం చెప్పు? నీ సలహా ఏమిటి?" అడిగాడు సుబ్బారావు.

"ఇలాంటప్పుడు నా సలహాలు కావాలి. ఏం చేస్తారు ఇవ్వక! అసలే అల్లుడికి ముక్కు మీద కోపం. ఇచ్చేసి ఇంక దాన్ని గురించి



మరిచిపోండి!" సలహా ఇచ్చింది శారద.

"మరచిపోవడమేమిటే, వాళ్లడిగింది అప్పుగా కదా!" సందేహం వెలిబుచ్చేడు సుబ్బారావు.

"అప్పా, పప్పా, ఆ డబ్బు మళ్లీ తిరిగిందు. ఆశ వదులుకునే మాటైతేనే ఇవ్వండి. తీరా ఇచ్చేక, నువ్వే ఇమ్మన్నావు అంటూ రోజూ నన్ను సాధించకండి!" మూతి ముప్ఫయి వంకరలు తిప్పుకుంటూ వెళ్లిపోయింది శారద.

అందరూ తన దగ్గర డబ్బు మూలుగుతున్నదనుకుంటున్నారు. ఇది ఇక్కడితో ఆగదు. ఇంకా ఇలా అందరూ అడుగుతూనే ఉంటారు. లేవని చెప్తే కోపాలొస్తాయి. ఇస్తే మళ్లీ రాదు. తనలో తనే మథనపడుతున్నాడు సుబ్బారావు. రాత్రి నిద్రపట్టలేదు. శారద చెప్పిందాంట్లో నిజముందనిపించింది. తను చాలా సంపాదించాడు చాలా ఆస్తులు కూడబెట్టాడు కొంత దాచుకున్నా, కొంత అనుభవించకపోతే, ఈ ఆస్తులన్నీ ఎవడో అనుభవిస్తాడు. తన పిసినారితనానికింక ఫుల్ స్టాప్ పెట్టాలి! తనూ ఇకపై దర్జాగా బతకాలి. శారదని సుఖపెట్టాలి. అయినా ఇలా చిన్న చిన్న వాటిలో పొదుపు చేస్తే ఏం కలిసొస్తుంది? ఒక నిర్ణయానికి వచ్చేసి, హాయిగా పడుకున్నాడు సుబ్బారావు.

శారద చెప్పిందాంట్లో నిజముందనిపించింది. తను చాలా సంపాదించాడు చాలా ఆస్తులు కూడబెట్టాడు కొంత దాచుకున్నా, కొంత అనుభవించకపోతే, ఈ ఆస్తులన్నీ ఎవడో అనుభవిస్తాడు. తన పిసినారితనానికింక ఫుల్ స్టాప్ పెట్టాలి! తనూ ఇకపై దర్జాగా బతకాలి. శారదని సుఖపెట్టాలి. అయినా ఇలా చిన్న చిన్న వాటిలో పొదుపు చేస్తే ఏం కలిసొస్తుంది? ఒక నిర్ణయానికి వచ్చేసి, హాయిగా పడుకున్నాడు సుబ్బారావు.

మరునాడు ఉదయమే "శారదా! శారదా! తొందరగా తెములు, మనమొక చోటికి వెళ్లాలి!" చెప్పేడు సుబ్బారావు.

"ఎందుకండీ? ఎక్కడికి? అడిగింది ఆత్రుతగా శారద.

"నువ్వు తెములు, చెబుతాను!" శారదని స్కూటరు మీద తీసుకెళ్లి, మారుతికార్ల షో రూమ్ దగ్గరాపు చేసేడు.

"ఏమిటండీ! ఇక్కడికి తీసుకొచ్చేరు?" శారదలో ఆత్రుత మరీ ఎక్కువైపోతోంది.

"రండి సార్! కూర్చోండి! ఏమిటిలా దారి తప్పి వచ్చారు?" మేనేజరుతో అతని కిదివరకే పరిచయముంది.

"ఏం లేదు, ఇప్పుడు మీ కార్ల మీద ఆఫర్లేమైనా ఉన్నాయా?" నవ్వుతూ అడిగేడు సుబ్బారావు.

"ఉన్నాయి సార్. కారు కొంటారా? వెల్‌కమ్! మీ స్టేటస్‌కి 'స్విఫ్టు' బాగుంటుంది సార్! ఇప్పుడు దాని మీద పెద్ద ఆఫర్ వుంది" చెప్పేడు మేనేజరు.

"కలర్స్ ఏం ఉన్నాయి? "అడిగేడు సుబ్బారావు.

"రండి! చూపిస్తాను. అమ్మగారికి కూడా నచ్చాలి కదా!" తీసుకువెళ్లేడు మేనేజరు షో రూంలోకి.

శారదకి ఎరుపు రంగు నచ్చింది. వెంటనే బుక్ చేసేసేడు సుబ్బారావు. ఫార్మాలిటీస్ అన్నీ సాయంత్రానికి పూర్తయి పోయేయి.

మరునాడు ఉదయమే సుబ్బారావు కొత్త కారు తీసుకు వచ్చేసేడు. శారదని కంగారు పెట్టేసేడు, "గుడిలో పూజ చేయించాలి. తొందరగా రా!" అంటూ.

శారద ఆనందానికి అవధుల్లేవు. హమ్మయ్యా! ఈ మనిషికి ఇన్నాళ్లకి జ్ఞానోదయమైంది. కాని, ఇంత త్వరగా మారిపోతారని శారద కలలో కూడా ఊహించలేదు.